పత్రికాప్రకటన కాకినాడ, జూన్ 18, 2018.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటులో భాగంగా సూక్ష్మ చిన్న మరియు మద్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు లక్ష్యంగా నిర్ధేశించిన 456 యూనిట్లు స్థాపనకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరును ఆదేశించారు. సోమవారం కలక్టరేటు కోర్టు హాలులో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహాక కమీటి సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు, ఎపి ఐఎసి జోనల్ మేనేజర్, అగ్నిమాపక శాఖ , పరిశ్రమల డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ , ఇతర శాఖల అధికారులతో సూక్ష్మ, చిన్న మరియు మద్యతరహా పరిశ్రమల ఏర్పాటుపై జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున సమీక్ష చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వేత్తలకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించడానికి నిర్ధేశించిన 456 యూనిట్ల ఏర్పాటులో ఇంతవరకు 77 యూనిట్ల మాత్రమే ఏర్పాటు చేసారని నిరుద్యోగ యువతకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి సూక్ష్మ చిన్న మద్య తరహా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే భారీ, మేగా యూనిట్ల ఏర్పాటుకు మంజూరైన 4 యూనిట్లు పనులను వేగవంతం చేయాలని, నిర్ధేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన ఋణాల మంజూరుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఇంతవరకు సూక్ష్మ చిన్న మరియు మద్యతరహా యూనిట్లు ఏర్పాటుకు 7 యూనిట్లకు చెందిన లబ్ధిదారులకు రూ.1,47,02,662 లు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ ఎవిపటేల్, డిప్యూటీ డైరెక్టర్ డేవిడ్ సుందరరాజు, డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ శివకుమార్, ఎపి ఐఐసి జోనల్ మేనేజరు వి.గోపికృష్ణ, జిల్లా పరిషత్ సిఇఓ ఆర్.గోవింధరాజు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎమ్.రాజా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )